



# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 16-03-2024 సంపుటి : 06 సంచిక : 185 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఇడుపులపాయ వేదికగా నేడు అభ్యర్థుల జాబితా




**రంగం సిద్ధం చేసిన వైకాపా నాయలు**

**నేడు ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద జగన్ నివాళి**

**18న శ్రీకాకుళం నుంచి ఎన్నికల ప్రచారం ఖరారు**

అమరావతి,మార్చి15( లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నేడు షెడ్యూల్ ప్రకటించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ నేపథ్యంలో కోడ్ తక్షణం అమలులోకి రానుండగా.. అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల ప్రచారాల హోరుతో ప్రధాన పార్టీలు రాష్ట్ర రాజకీయాల్ని వేడెక్కించబోతున్నాయి. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఉండగా.. అదే సమయంలో ఏపీలో మరో ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. అధికార వైఎస్సార్‌సీపీ మొత్తం 175 స్థానాలకు, లోక్‌సభ 25 స్థానాలకు ఒకేసారి అభ్యర్థుల్ని ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ నుంచి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి అభ్యర్థుల ప్రకటన చేయబోతున్నారు. గత ఎన్నికల సమయంలోనూ ఆయన ఇలాగే ప్రకటించారు. ఎన్నికల కోసం అభ్యర్థుల విషయంలో వైఎస్సార్‌సీపీ తొలి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. సామాజిక సమీకరణాలు, స్థానిక పరిస్థితుల ప్రభావం, అభ్యర్థుల గెలుపోటములపై నిర్వహించే సర్వేల ఆధారంగా.. ఇప్పటికే 70కి పైగా అసెంబ్లీ, 20కి పైగా పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల్ని ఖరారు చేసింది. మిగతా స్థానాల్లో కొన్నింట్లో సిట్టింగ్‌లకే అవకాశం కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీగా మార్పులు లేకుండా ఇప్పటికే పూర్తిస్థాయి జాబితా సిద్ధమైనట్లు సమాచారం. రేపు అధికారిక ప్రకటన వెలువడుతుండడంతో ఇటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. అటు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మరోసారి పొత్తు రాజకీయాన్నే నమ్ముకుంది. జనసేన, బీజేపీలతో కూటమిగా ఈ ఎన్నికలకు చంద్రబాబు వెళ్తున్నారు. ఇప్పటికే సీట్ల పంపకంపై చర్చలు జరగ్గా.. అభ్యర్థుల్ని ప్రకటించడం కూటమిలో చిచ్చును రాజేస్తోంది. చాలా చోట్ల అసంతృప్తులు రాజీనామాలకు దిగుతున్నారు. ఆశావహులు, వాళ్ల వాళ్ల అనుచరులు.. పొత్తు అభ్యర్థికి సహకారం ఉండబోదని తెగేసి చెబుతున్నారు. ఇకపోతే ఇప్పటికే 12 లిస్టుల ద్వారా నియోజకవర్గాల ఇంఛార్జులను ప్రకటించిన సీఎం జగన్.. గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయని భావిస్తే నిర్మొహమాటంగా పక్కనపెడుతున్నారు. అనేక చోట్ల అసంతృప్త గళాలు వినిపిస్తూనే ఉన్నాయి. దాదాపు ప్రతి రోజూ సీఎం జగన్ వివిధ నియోజకవర్గాల నేతలను సీఎంవోకు పిలిపించుకుని మాట్లాడుతూనే ఉన్నారు. ఇంఛార్జీలనే అభ్యర్థులుగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. వైఎస్ జగన్ మార్పుల కారణంగా బీఫామ్ వచ్చే వరకూ అభ్యర్థిత్వంపై క్లారిటీక లేదు. అభ్యర్థుల ప్రకటనలో 2019 విధానాన్నే అనుసరిస్తున్నారు. మార్చి 16వ తేదీన వైసీపీ్ ÷నైల్ జాబితా రిలీజ్ చేస్తారని తెలిసింది. మార్చి 16వ తేదీన వైఎస్ జగన్ వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయను సందర్శించనున్నారు. అక్కడే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద వైసీపీ తరుఫున అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను జగన్ ప్రకటించనున్నారు. అయితే 2019 శాసనసభ ఎన్నికల సమయంలోనూ ఇడుపులపాయ నుంచే వైఎస్ జగన్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఈ సారి కూడా అదే సెంటిమెంట్ ఫాలోకానున్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఉత్తరాంధ్ర నుంచి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ప్రచార రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఈ నెల 18న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు జగన్. అదే రోజు విజయవాడ వెస్ట్, నెల్లూరు రూరల్‌లో జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు సీఎం జగన్. ఇలా 2 లేక 3 బహిరంగ సభలు లేదా రోడ్ షోలు ఉండేలా షెడ్యూల్ రూపకల్పన చేస్తున్నారు.

## హింసలేని, రీపోలింగ్‌కు ఆస్కారం లేని ఎన్నికలు

**అప్రమత్తంగా ఉంటూ ఆదేశాలు పాటించాల్సిందే**

**ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా**

అమరావతి,మార్చి15: హింసలేని, రీపోలింగ్‌కు ఆస్కారం లేని ఎన్నికలే లక్ష్యంగా ఈ సారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎక్కడ హింసాత్మక ఘటనలు జరిగినా ఎస్పీలదే బాధ్యత అని, ఘటనపై తక్షణం చర్యలు తీసుకోకపోతే ఎస్పీలపై చర్యలు తీసుకుంటామని సీఈఓ అన్నారు.'ఎన్నికల కోడ్ అమలు నుంచి పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి పెడతామని, పార్టీ అనుబంధ ఛానళ్లలో అనుకూల వార్తలు వస్తే ఆ వ్యయాన్ని సదరు పార్టీ, అభ్యర్థుల ఖాతాల నుంచే చేసిన వ్యయంగా భావిస్తామని ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ఎంసీఎంసీ కమిటీలు ఈ తరహా వార్తలను, ప్రచారాలను నిశితంగా పరిశీలన చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ అన్ని రాజకీయ పార్టీల నుంచి 155 ప్రకటనల కోసం ఈసీకి దరఖాస్తులు వచ్చాయి. ఎమ్మెల్యేకు 40 లక్షలు, ఎంపీ అభ్యర్థికి 95 లక్షల వ్యయాన్ని మాత్రమే ఈసీ ఎన్నికల వ్యయంగా అనుమతించింది. నామినేషన్ల చివరి తేదీ నుంచి



అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగులు ఏ పార్టీ ప్రచారంలో పాల్గొనకూడదని సర్వీసు నిబంధనల్లోనే ఉంది. అలాంటి ఉదంతాలు వస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు.

## వైకాపాలో చేరిన కాపు ఉద్యమనేత ముద్రగడ

**కుమారుడితో వచ్చిన నేతకు కండువా కప్పిన జగన్**

అమరావతి,మార్చి15: సీనియర్ నేత, మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ముద్రగడతో పాటు ఆయన తనయుడు గిరి కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా.. వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందని, ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం కృషి చేస్తానని ముద్రగడ తెలిపారు. గత కొంతకాలంగా ఆయన ఏ పార్టీలోకి వెళ్తారనే చర్చ ఏపీలో తీవ్రంగా నడిచింది. అయితే.. సీఎం జగన్ పాలనతోనే అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని భావించిన ముద్రగడ చివరకు వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 1978లో జనతా పార్టీతో ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించాక అందులో ముద్రగడ చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ముద్రగడ గెలుపొందారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరఫున కాకినాడ లోక్‌సభ స్థానంలో గెలిచారు. టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల్లో మంత్రిగానూ ఆయన పని చేశారు. కాపు ఉద్యమ నేతగా ఆయన పోరాటం తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమే. శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారాయన. శ్రీనివాసులు 2011, 2017లో ఈస్ట్ రాయలసీమ నుంచి రెండుసార్లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు మురళీధర్, రఘునాథరెడ్డి, బాలకృష్ణారెడ్డి, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## హంతకులకు అండగా జగనన్న

**ఐదేళ్లయినా చిన్నాన్న హంతకులను పట్టుకోలేదు**

**అధికారంలో ఉన్నా పట్టించుకోని జగన్**

**సునీత కుటుంబానికి అండగా ఉంటామన్న షర్మిల**

**తనపై అసత్య ప్రచారాలు ఆపాలని సునీత డిమాండ్**







కడప,మార్చి15: అన్నా అని పిలిపించుకున్నవారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీతాయేనని చెప్పారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌పై షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంతలా దిగజారిపోతారని అనుకోలేదని వ్యాఖ్యానించారు. హంతకులు ఎవరో కాదు.. బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయి. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తారా?ఇవాల్టి వరకు హత్య చేసిన, చేయించిన వాళ్లకు శిక్ష పడలేదు. చివరిక్షణం వరకు చిన్నాన్న వైకాపా కోసమే పనిచేశారు. సాక్షిలో పైన వైఎస్ ఫొటో.. కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వ హననం. జగనన్నా.. అద్దం ముందు నిల్చొని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా?ఆయన వారసుడిగా మీరేం చేశారు? అని షర్మిల నిలదీశారు. సునీతకు అండగా ఉంటానని, ఆమె పోరాటానికి మద్దతుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఆమెకు న్యాయం జరగడంతో పాటు వివేకా హంతకులను పట్టుకోవాల్సి ఉందన్నారు. ఇదిలావుంటే వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్షపడాలని పోరాడుతున్న తనపై నింద మోపుతారా అని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి ప్రశ్నించారు. హత్యతో తన కుటుంబానికి సంబంధముంటే ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. వివేకానందరెడ్డి జీవితాంతం వైఎస్ఆర్ కోసమే పనిచేశారని చెప్పారు. ఉమ్మడి కుటుంబానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. ఫ్యాక్షన్, హింసను తగ్గించాలని నిత్యం ఆలోచించే వారని చెప్పారు. వివేకానందరెడ్డి మనకి దూరమై ఐదేళ్లయింది. ఆయనకు అంత కీడు ఎలా తలపెట్టారని ఆలోచిస్తున్నప్పుడే జగనన్న సీఎం అయ్యారు. ప్రజలందరికీ న్యాయం చేస్తానని ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అది చూసి మనమంతా గర్వపడ్డాం. జగనన్నను ఒక ప్రశ్న అడుగుతున్నా.. అంతఃకరణశుద్ధిగా అంటే అర్థం తెలుసా? వివేకాను చంపిన వారికి, చంపించిన వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత మీకు ఉంది. ఇప్పటివరకూ హంతకులకు శిక్షపడేలా ఎందుకు చేయలేదు? మీ ప్రమాణాన్ని ఎందుకు నిలబెట్టుకోలేదు.? మేం ఈ నేరం చేశామని చెప్పడం మీకు ఎబ్బెట్టుగా లేదా? ప్రభుత్వంలో ఉండి.. మాపై ఆరోపణలు చేయడమేంటి? హంతకులను పట్టిస్తే రూ.5 లక్షలు ఇస్తామని సీబీఐ ప్రకటించింది. జగనన్నా.. మమ్మల్ని పట్టించి ఆ బహుమతి అందుకోండి అంటూ విమర్శలు గుప్పించారు. పదేపదే మాపై ఆరోపణలు చేయడానికి మీకు సిగ్గుగా లేదా? సాక్షి పత్రికలో మాపై నిందలు వేస్తూ వార్తలు రాస్తున్నారు. సాక్షి ఛైర్‌పర్సన్ భారతికి ఓ విన్నపం.. మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి. ఆధారాలు ఉండీ పోలీసులకు ఇవ్వకపోవడం నేరం.

## సీఏఏ అమలను నిలిపివేయండి

**సుప్రీంలో పలువ్వురు పిటిషన్లు**

**19న విచారణకు సుప్రీం అంగీకారం**

న్యూఢిల్లీ,మార్చి15: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై స్టే విధించాలంటూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలైయ్యాయి. వాటిని విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. మార్చి 19న పిటీషన్లపై విచారణ జరపనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు ఆ చట్టం అమలును నిలిపివేయాలని కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది.సీఏఏ అమలుపై కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఎజఓఒ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చట్టం అమలును నిలిపివేయాలని తన పిటిషన్‌లో పేర్కొంది. అలాగే అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. సీఏఏ బిల్లుపై మొత్తం 237 కేసులు ఉన్నాయని వాటన్నింటినీ మార్చి 19న విచారిస్తాం అన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిటిషనర్‌ల తరఫు న్యాయవాదులకు తెలిపారు.

## నేడు మోగనున్న ఎన్నికల నగారా

**షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం**

**నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన**

**షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు**




న్యూఢిల్లీ,మార్చి15:సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

# సంపాదకీయం

శనివారం 16-03-2024

## సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి !

తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేకంటే..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అంటే బాగుంటుంది. యువకుడైన రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలసి చేస్తున్న పాలనాతీరు పట్ల ప్రజల్లో ఓ నమ్మకం..భరోసా పెరిగింది. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఏవగింపు కలిగిలా...వారిని మరింత అసహ్యించుకునేలా చేస్తున్నాయి. చేసిన అప్పుల గురించి, అక్రమాల గురించి కాకుండా ఎదురు దాడితో చేస్తున్న విమర్శలు సామాన్యుల్లో బిఆర్ఎస్ వారిపట్ల మరింత అసహ్యం కలుగుతోంది. మేడిగడ్డపై కెసిఆర్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆయనలోని అసహనం బయటపడింది. మేడిగడ్డ కుంగిపోతే... బాధ్యతారహితంగా మాట్లాడారు. ఇంతకన్నా దారుణం ఉండదు. పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం శోచనీయం. అసెంబ్లీకి రాకుండా టివిల్లో చర్చ చేస్తానని చెప్పడం ఆయన అసహనానికి పరాకాష్టగా చూడాలి. హరీష్‌రావు, కెటిఆర్, కవితలు కూడా చేస్తున్న విమర్శలు ప్రజల్లో ఇప్పుడు బాగా చర్చగా మారాయి. రచ్చబండ చర్చల్లో రేవంత్ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న హామీలపై బాగా చర్చ సాగుతోంది. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు అన్నది గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సిలిండర్ కూడా మహిళలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమంగా చెప్పుకోవాలి. అందుకే బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర వ్యతిరేకత మొదలయ్యింది. గతంలో ఉన్న సానుభూతి కూడా పోగొట్టుకుంటున్నారు. మేమే తెలంగాణ తెచ్చామని ఇప్పటికీ చెప్పు కోవడం సిగ్గుచేటు. ప్రజలంతా కలిసి పోరాడితేనే తెలంగాణ వచ్చింది. కేవలం కెసిఆర్ పోరాడితే రాలేదని గుర్తించలేకపోతున్నారు. అధికారం పోవడంతో ఉండలేకపోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తో పాటు, మంత్రులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. అదేపనిగా బిఆర్ఎస్‌ను వారు విమర్శలు చేయడం లేదు. కేవలం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు విమర్శలపై మాత్రమే ఖండిస్తున్నారు. అప్పులు ఎలా జరిగాయో ప్రజలకు వివరిస్తున్నారు. ఇక వందరోజుల పాలన అంతా సజావుగా సాగుతోంది. అయితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి , ఆయన టీమ్ కేవలం వారు హామీ ఇచ్చిన పనులను మాత్రమే చేసి చూపారు. కానీ హామీ ఇవ్వని పనులు గ్రామాల్లో కోకొల్లలు. మంత్రులు ఎవరికి వారు వారి శాఖల్లో ఉన్న సమస్యలపై స్పందించాల్సి ఉంది. ప్రధానంగా పంచాయితీల్లో అంటే..గ్రామాల్లో ఇంటి వారసత్వం కొడుకులు లేదా కూతుళ్లకు బదిలీ అయ్యేది. తండ్రి చనిపోగానే ఓ తెల్ల కాగితం రాస్తే..బదిలీ చేశారు. ఈ పద్దతిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసింది. గ్రామాల్లో ఇళ్లను కూడా తండ్రి మరణానంతరం బదిలీ చేసుకునేలా ఉన్న వెసలుబాటును పునరుద్దరించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో అటెండర్ దగ్గర నుంచి ఇవో వరకు లంచాలు మేయనిదే పనులు చేయడం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకుని కఠిన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామస్థాయిలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్లాస్టిక్, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ మోరీల్లో, రోడ్లపై వేశాక..పారిశుద్ద సిబ్బందితో ఎత్తివేయించడం కన్నా...వారు చెత్తా చెదారంతో పాటు ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయట వేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిని తక్షణ కర్తవ్యంగా స్వీకరించాలి. ఇకపోతే గతంలో వైఎస్ అధికారంలో ఉన్నా తరవాత కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, పదేళ్ల కెసిఆర్ పాలనలో దేవాదాయ భూములు అన్యాకాంతం అయ్యాయి. కౌలుకు తీసుకున్న దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదు. కొన్నిచోట్ల కౌలుదారులు ఎమ్మార్వోల ను మేనేజ్ చేసి తమ పేరున పట్టాలుగా రాయించుకున్నారు. ధరణిలో ఎక్కించుకున్నారు. ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుంటే ధూపదీప నైవేద్యాలకు డబ్బులు విదల్చాల్సిన అవసరం రాదు. ఇకపోతే కోతుల భయంతో ప్రజలు గ్రామాల్లో పంటలు వేయాలంటే భయపడుతున్నారు. ఇళ్లల్లో పాదులు కూడా పెట్టుకోవడం లేదు. ఇంటిముందున్న చెట్లను నరికేస్తున్నారు. ఇళ్లకు గేట్లు వేసుకుని కూర్చిఉంటున్నారు. ఇది ఓ ప్రధాన సమస్యగా మారింది. కుక్కల బెడదీ తీవ్రంగా ఉంది. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. కోతుల బెడదను తొలగించేందుకు లేదా తరలించేందుకు మార్గాలను అటవీశాఖ ఆలోచన చేయాలి. ఇది యువతకు ఉపాధిగా కూడా మార్చవచ్చు. దీనిపై మంత్రి కొండా సురేఖ ఆలోచన చేయాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీతలు ఎక్కడా జరగలేదు. మిషన్ కాకతీయ పేరుతో నిధులు మింగారు. అలాంటి చెరువులను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పునరుద్దరించాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా ముఖ్యంగా గమనించాలి. గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలి. నగరం నుంచి వెలపలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు , సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కొన్ని సమస్యలు మాత్రమే. ఎందుకంటే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించి,. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగింది. ప్రజలు ఎక్కువగా తమ వ్యక్తిగత సమస్యలే ప్రస్తావిస్తారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించే పనిని పార్టీపరంగా చేయాలి. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది.

## నంద్యాల నియోజకవర్గం లో 30 వేల చీరెలు పంపిణీకి సిద్ధం

**---అభిరుచి మధు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్**

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15- 18 వ తేదీ నుండి నంద్యాల నియోజకవర్గ పరిధిలో 30 వేల చీరలు పంపిణీ చేస్తామని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. నంద్యాల నియోజక వర్గం లోని నంద్యాల, గోస్పాడు గ్రామంలోని మహిళలు ఆనందంగా వుండాలని చీరెలు పంపిణీ చేస్తున్నట్లు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.అభిరుచి సేవాసమితి అధ్వర్యంలో 30 వేల చీరెల పంపిణీ చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం,జన సేన, బిజెపి పొత్తు కుదరడం తో మహిళలు ఆనందంగా వుండాలని చీరెలు పంలినిచేస్తున్నట్టు తెలిపారు.ఈ నెల 18 న నంద్యాల లో 15 వేలు గోస్పాడు లో 15 వేలు చీరెలు పంపిణీ చేస్తామని అన్నారు.మొదట నంద్యాల బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో పంపిణీ చేసిన అనంతరం పట్టణం లోని వార్డుల,నంద్యాల మండలంలోని గ్రామాలు, గోస్పాడు గ్రామాల్లో పంపిణీ చేస్తామని అన్నారు.ఎన్నికలకు సంబంధం లేకుండా 20 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు.భవిష్యత్తులో అందరి చల్లని దీవెనలతో,ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు.ప్రజా దేవుళ్ళ ఆశీర్వాదం కావాలని కోరారు.రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరారు.మహిళల ఆశీర్వాద బలం వుంటే ఏదైనా సాదించవచ్చన్నారు.




## 9వ వార్డులో 8.5లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-నంద్యాల పట్టణం ఓల్డ్ టౌన్ 9వ వార్డులో గతంలో స్థానిక మహిళలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాటను నెరవేర్చామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 8.5లక్షల వ్యయంతో కమ్యునిటీ హాల్ ను ఏర్పాటు చేసి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, వార్డు కౌన్సిలర్ దండే నాగమ్మ ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఓల్డ్ టౌన్ అభివృద్ధిలో భాగంగా గతంలో 9వ వార్డుకు చెందిన మహిళలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. నాడు వారికి ఇచ్చిన మాటను నెరవేరుస్తూ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ ద్వారా మహిళలు స్థానికంగా సమావేశాలు, పొదుపు సంఘం సమావేశాలు తదితర కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వార్డులో పలు రోడ్లకు సంబంధించి ప్యాచ్ వర్క్ కొరకు 15లక్షల రూపాయల మేర టెండర్లు పిలవడం జరిగిందని, త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే వార్డులో సీసీ రోడ్లు, కల్వర్టు, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి దండే సుధాకర్, కోఆప్షన్ సభ్యుడు పడకండ్ల సుబ్రమణ్యం, సలాముల్లా, వైఎస్సార్సీపీ కౌన్సిలర్ సాధిక్ బాష, వైసీపీ నాయకులు దేశం సుధాకర్రెడ్డి, ఆర్లవెంకటస్వామి, గన్నీ కరీం, దండె శ్రీనివాసులు,సుభయ్య, అమీర్, బాష, కుద్రు, స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్

**--- డీఎస్పీ ఎన్. రవీంద్రనాథ్ రెడ్డి**



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లో నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మహనంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం మరియు గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవలయును.అట్లు పోలీస్ వారి అనుమతి లేకుండా ఎవరైనా ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపులు మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు .

## గ్రూప్ 1 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేయండి

**---జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-ప్రభుత్వం ఈనెల 17వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రూప్- 1 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ, గ్రూప్- 1 పరీక్షలపై లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసరావు ప్రశాంత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ ఆదివారం ఏపీపీఎస్సీ, గ్రూప్ - 1 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలను 17న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 04:00 వరకు పరీక్షలు రెండు సెషన్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ - 1 పరీక్షల కోసం జిల్లాలో 7 వెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు 3,675 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షల కోసం 7 మంది లైజన్ ఆఫీసర్ల (సీనియర్ జిల్లా స్థాయి అధికారులు)ను నియమించడం జరిగిందని, 7 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగకుండా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు.పరీక్ష కేంద్రాలలో వెలుతురు, సీటింగ్ ఏర్పాటు చేయాలని, తాగునీరు ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లు రాంగ్ బబ్లింగ్ జరగకుండా ముందుగానే తెలియజేయాలన్నారు. పరీక్షకు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆద్వర్యంలో మహిళలకు జీవనోపాధి

**--- చేపల యూనిట్ ను ప్రారంభించిన మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి**



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-నంద్యాల పురపాలక సంఘం మెప్మా వారి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కొరకు పట్టణ సమృద్ధి యూనిట్స్ ఏర్పాటు చేయించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు . శుక్రవారం ములాన్ పేట యందు షబానా అనే సభ్యురాలి తో చేపల యూనిట్ ప్రారంభించారు. ఈ విధమైన జీవనోపాధుల ద్వారా వారి కుటుంబ ఆదాయం పెరగడం వలన వారు వారి పిల్లలకు మంచి విద్య తో పాటు వారి కుటుంబ సభ్యులకు మంచి ఆరోగ్య వసతులు కల్పించుట కు దోహదం చేస్తుందన్నారు . ముందుగా పట్టణం లో ఉన్నటువంటి 124 సమాఖ్యల పరిధి లో ఒక్కక్క జీవనోపాధి యూనిట్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు . ఈ యూనిట్స్ ఏర్పాటు కొరకు సమాఖ్య నుండి రూ.20000వేల నుండి . 50000 వేల వరకు తక్కువ వడ్డీ కి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమం లో మెప్మా సిబ్బంది, అర్ పి లు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర పునర్నిమానం కోసం కోటి రూపాయలు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-. మహానంది దేవస్థానమునకు అనుబంధ దేవాలయంగా ఉన్న తమ్మడపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ , పునర్నిర్మాణ పనులు చేయుటకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ సీజీఎఫ్ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు అయినట్లు మహానంది ఆలయ కార్యనిర్వహణాధికారి కాపు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, కవితా దంపతులు శుక్రవారం భూమి పూజ నిర్వహించి మహానంది ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్మాణ పనులను ప్రారంభించారు.

## 15వ వార్డు పరిదిలో 63లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణం





---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-నంద్యాల పట్టణ సమగ్రాభివృద్ధి దిశగా 15 వార్డులలో 63లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణ అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, స్థానిక వార్డు కౌన్సిలర్ సన్నాల అనూష, ఇంచార్జ్ సాయిరాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. 15వ వార్డులో 63లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్, ప్యాచ్వర్క్, వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకుగాను రెండు చలివేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నంద్యాల పట్టణ సమగ్రాభివృద్ధికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. 15వ వార్డులో 3లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్, ప్యాచ్వర్క్ నిర్వహించడం జరిగిందన్నారు. వార్డులో 63 లక్షల మేర అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు సీసీ రోడ్లు, డ్రై న్లు, ప్యాచ్వర్క్ పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. గతంలో ఈ వార్డులో విద్యుత్ స్తంబాలు, వీధిదీపాలు, విద్యుత్ తీగలను మార్చివేసి కొత్తవి ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామన్నారు. నాడు నేడు క్రింద స్థానికంగా పాఠశాలల రూపురేఖలను మార్చడం జరిగిందని, అలాగే 3.75కోట్ల రూపాయల వ్యయంతో నూతన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టామని పేర్కొన్నారు. భవిషత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్ పాల్, మోహన్, లింగప్రసాద్, శ్రీనివాసులు, గిరిధర్, సంపత్, లక్ష్మీదేవి, రామలక్ష్మి, ఉస్మాన్, సలీం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో రేవంత్ సెంచరీ

హైదరాబాద్, మార్చి 15 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించారు. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారీగా జనం రావడంతో దీన్ని జిల్లాలకు విస్తరించారు. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. అంతేనా ప్రగతి భవన్‌కు జ్యోతిరావ్‌పూలే భవన్‌గా నామకరణం చేశారు. అక్కడే భట్టివిక్రమార్కకు అధికారిక నివాస భవనాలు కేటాయించారు. అక్కడి నుంచి మొదలైన సంచలన నిర్ణయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో. ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ఈ హామీలను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే దృష్టి పెట్టింది రేవంత్ సర్కారు. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచింది. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. మహిళలంతా ఆటోలు ఇతర రవాణా సర్వీసులు ఎక్కడం మానేశారు. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అదే రోజు ఆరోగ్య శ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్ధిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్



నిర్వహించి అప్లికేషన్లు తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్ధిదారుల ఎంపిక మొదలు పెట్టారు. రూల్స్ ఫ్రేమ్ చేసి మరో గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. దీని కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉంది. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టింది రేవంత్ సర్కారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి(ని నియమించింది. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. కేంద్రం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన కారణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది. కేంద్రం నుంచి రావాల్సి నిధులు ఇతర ఆర్థిక వనరులపై అవగాహన వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే అధికార ప్రతిక్షాల మధ్య హాట్‌హాట్ డిస్కషన్స్ జరిగాయి. భవిష్యత్‌లో అసెంబ్లీ ఎలా ఉండబోతోందో అనే సినిమాకు ముందే ట్రైలర్ ఇచ్చేశాయి. అధికారంలోకి వచ్చిన మొదటిలోనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు రిలీజ్ చేసింది. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. దీనిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు నడిచాయి.మేడిగడ్డ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వార్ నడిచింది. అక్కడ పిల్లర్లు కుంగాయని చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యేలతో ప్రాజెక్టును సందర్శించింది. జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అనంతరం కొన్ని రోజుల తర్వాత నిజనిర్ధారణ పేరుతో బీఆర్ఎస్ నేతలు కూడా మీడియాను ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లారు. కృష్ణానదిపై ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగింతపై కూడా తెలంగాణలో దుమారం రేగింది. ఈ విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా దీనిపై చర్చ నడిచింది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఈ పరిస్థితులు తలెత్తాయిన ఆరోపించిన బీఆర్ఎస్ నల్గొండలో భారీ బహిరంగ సభను నిర్వహించి... ఇంతలో అప్పగింత నిర్ణయంపై ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సభా తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా స్నేహపూరకంగానే నడుచుకుంటోంది రేవంత్ సర్కారు.

## శ్రద్ధా హత్య నిందితుడు అఫ్తాబ్‌ను 8 గంటలు జైలు గది బయటకు అనుమతించాలి: కోర్టు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అఫ్తాబ్ అమీన్ పూనావాలా ను రోజులో కొన్ని గంటలు ఓపెన్ జైలులో ఉంచాలని తీహార్ జైలుకు ఢిల్లీ హైకోర్టు సూచించింది. ఇతర ఖైదీలకు వర్తించే నిబంధనల మాదిరిగా రోజుకు ఎనిమిది గంటలపాటు ఏకాంత జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని పేర్కొంది. న్యాయమూర్తులు కుమార్ కైట్, గిరీష్ కత్పాలియాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కాగా, శ్రద్ధా వాకర్‌తో సహజీవనం చేసిన అఫ్తాబ్ పూనావాలా 2022 మే 18న ఆమె గొంతు నొక్కి హత్య చేశాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు చోట్ల పడేశాడు. దర్యాప్తు జరిపిన పోలీసులు అఫ్తాబ్‌ను అరెస్ట్ చేశారు. రోహిణిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)కు అఫ్తాబ్‌కు తీసుకెళ్తుండగా అతడిపై దాడి జరిగింది. దీంతో నిందితుడికి తగిన భద్రత కల్పించాలని ట్రయల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా అఫ్తాబ్‌ను తీహార్ జైలులోని గదిలో ఒంటరిగా ఉంచారు.మరోవైపు అఫ్తాబ్ పూనావాలా దీని గురించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఉదయం, సాయంత్రం గంట చొప్పున జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అఫ్తాబ్‌ను అనుమతించాలని అతడి తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు. ఈ నేపథ్యంలో ఇతర ఖైదీలకు వర్తించే విధంగా అఫ్తాబ్‌ను ఎనిమిది గంటల పాటు జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించింది. రాత్రి వేళ ఒంటరిగా ఉండే గదిలో అతడ్ని ఉంచాలని జైలు అధికారులకు సూచించింది.

## లోక్‌సభ ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ : పార్టీ విజయావకాశాలపై చిదంబరం సందేహం



రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందనే విశ్వాసం ఆ పార్టీ సీనియర్ నేతల్లోనే వ్యక్తం కావడం లేదు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేస్తున్న తీరు ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతోంది. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేయాలని, దేశమంతటా పరిస్థితిపై తాను మాట్లాడటం లేదని, అయితే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే ప్రాంతాలు కూడా ఉన్నాయని చిదంబరం వ్యాఖ్యానించారు. అయితే ఆ గెలుపు ప్రభుత్వ ఏర్పాటుకు సరిపోయినంతగా ఉంటుందా అనేది తాను చెప్పలేనని ఆయన తేల్చిచెప్పారు.రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలున్నాయా అని ప్రశ్నించగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అనుకుందాం?అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉంటామని, విపక్షం పాత్ర కూడా ముఖ్యమే అని చిదంబరం అసలు విషయం బయటపెట్టేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే విషయంలో ఆయన సందేహం వ్యక్తం చేశారు.ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ బీజేపీ అధికంగా ఓట్లు ఆకట్టుకుంటుంది..అందుకే ఆ పార్టీ గెలుస్తోంది..అయితే కాంగ్రెస్ కోలుకుని మెరుగైన ఓట్లు రాబడుతుందా అనేది ప్రశ్నని పేర్కొన్నారు. తాము కర్నాటక, హరియాణ, తెలంగాణలో గతం కన్నా అధిక ఓట్లను రాబడతామని తాను అనుకుంటున్నానని ఆయన అన్నారు. అయితే తాను హిందీ మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాల గురించి జోస్యం చెప్పలేనని స్పష్టం చేశారు.

## మధుసూధన్ రెడ్డి అరెస్టు ను ఖండించిన హరీష్ రావు

సంగారెడ్డి,పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశానకి రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరయ్యారు.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్డారం క్వారీ అనుమతులు తీసుకున్నాం. క్వారీని గతంలోనే లీజుకు ఇవ్వడం జరిగింది. గత నాలుగేళ్లుగా తమ సోదరుడు మధుసూదన్ రెడ్డి చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడవక ముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతుంది. తాము తప్పు చేస్తే పెనాల్టీ వేయండి, నోటీసు ఇవ్వండి. అంతేకాని దొంగలు లెక్క తెల్లవారుజామున 3గంటలకు మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేయటం చట్ట విరుద్ధమని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరుగుతున్న వేదింపులకు ఇది ప్రత్యక్ష నిదర్శనం. బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మూడు సార్లు ప్రజా ఆశీస్సులతో గెలిచాను,నేను తప్పు చేస్తే ప్రజలు బండకేసి కొట్టేటోళ్లు. అన్ని పర్మిషన్లతో క్రషర్ నిర్వహిస్తున్నాం. గతంలో ప్రభుత్వం హయాంలో లేని సమస్య ఇపుడు ఎందుకు వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు.తన సోదరుడి అరెస్టుపై మహిపాల్ రెడ్డి కంటనీరు పెట్టారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం కంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెచ్చే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుంది. కాంగ్రెస్ పార్టీలోనికి టిఆర్ఎస్ నేతలను చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒప్పుకోక పోతే కేసులు పెడుతున్నారని అన్నారు. అర్ధరాత్రి ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి ని అరెస్టు చేయటం అక్రమం. అరెస్టు చేసేటపుడు ప్రొసిజర్ ఉంటుంది. ప్రజాస్వామ్య రహితంగా అరెస్టు చేయటం ఘోరం. పదేళ్లలో ఎప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. బెయిలబుల్ అఫెన్స్ ఉన్నా ఏదో విధంగా క్యారెక్టర్ డామేజ్ చేసి లొంగ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. టార్గెట్ చేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను ఇబ్బందులు పెడుతున్నారు. జిల్లా మంత్రి రాజనర్సింహ ఆదేశాలతోనే అధికారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారు. మూడునెలల కాల వ్యవధిలో మూడవ కేసు పెట్టారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. ప్రతిపక్షాలపై గ్లొబెల్ ప్రచారం చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అన్ని అనుమతులు ఉన్నా వేదించే కార్యక్రమం చేయటం తప్పు.. న్యాయస్థానానికి వెళతాం.. న్యాయపోరాటం చేస్తామని అన్నారు.

## జీడీపీ గణాంకాలపై అరవింద్ సుబ్రమణియన్ కీలక వ్యాఖ్యలు




కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన జీడీపీ గణాంకాలపై మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జీడీపీ గణాంకాలు అంతుచిక్కనివిగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఓ వార్త సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాజా జీడీపీ గణాంకాలు తనకు అర్థం కాలేదని, ఇవి అంతుచిక్కని విధంగా ఉన్నాయని విస్మయం వ్యక్తం చేశారు. ఉదాహరణకు ప్రభుత్వం వెల్లడించిన ద్రవ్యోల్బణ గణాంకాలు 1-1.5 శాతం మధ్య ఉండగా వాస్తవ ద్రవ్యోల్బణం 3-5 శాతం మధ్య ఉంటుందని పేర్కొన్నారు.ఆర్థిక వ్యవస్థ 7.5 శాతం వృద్ధి చెందుతుంటే ప్రైవేట్ వినియోగం 3 శాతం వెనుకబడిఉందని గుర్తు చేశారు. తాజా జీడీపీ గణాంకాల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరం మూడో క్వార్టర్‌లో భారత ఎకానమీ 8.4 శాతం వృద్ధి నమోదు చేసింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండవ క్వార్టర్లలో వృద్ధి రేటును 8.2, 8.1 శాతంగా సవరించారు.గత రెండు, మూడు క్వార్టర్లుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గణనీయంగా తగ్గాయని 2014 నుంచి 2018 వరకూ ప్రధాన ఆర్థిక సలహాదారుగా వ్యవహరించిన అరవింద్ సుబ్రమణియన్ వివరించారు. భారత్ పెట్టుబడుకు అత్యంత ఆకర్షణీయ ప్రదేశమైతే, అధికంగా ఎఫ్‌డీఐ ఎందుకు రావడం లేదనే ప్రశ్న ముందుకొస్తోందని చెప్పారు. కార్పొరేట్ పెట్టుబడులు కూడా 2016 స్థాయిల కంటే దిగువన ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు సవాల్.. బీజేపీలో చేరిన ప్రణీత్ కౌర్

చండీఘడ్ : పంజాబ్ రాష్ట్రం పాటియాలా కాంగ్రెస్ మాజీ ఎంపీ ప్రణీత్ కౌర్ బీజేపీలో చేరారు. దీంతో పార్టీ మార్పుపై గత కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్ కు తెరపడింది.ఇక ఆమె బీజేపీలో చేరడంతో బీజేపీ-అకాలీదళ్‌ల మధ్య పొత్తు మరింత సలభం అవుతుందనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ కౌర్ రాజకీయంపై పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.




## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు

### ఖమ్మం ఆర్యవైశ్య సంఘ నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు

ఖమ్మం,పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కొరకు అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులందరూ రుణపడి ఉంటారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది ఆర్య వైశ్యులు పేద, మధ్యతరగతి జీవితాలను గడువుతున్నారని, వారి సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు. అదేవిధంగా కార్పొరేషన్ విధివిధానాలు కూడా ప్రకటించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ సేవాదళ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమ సత్యనారాయణ, జిల్లా నాయకులు నల్లాల విశ్వేశ్వరావు, డోగిపర్తి నగేష్ కుమార్, మేళ్లచెర్వు హనుమంతరావు, టిఎస్ చక్రవర్తి, కొదుమూరి ఉమేష్, కొదుమూరి భద్రయ్య, మేళ్లచెర్వు కేశవరావు, వెచ్చ చలపతిరావు, ఆకుల శ్రీను, ఎ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ టికెట్ వంశీకృష్ణకే ఇవ్వాలి

పెద్దపల్లి : పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్ అధిష్టానాన్ని కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు సజ్జాద్ తో కలిసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాకా వెంకటస్వామి కుటుంబంతో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. విశాఖ ట్రస్టు ద్వారా ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. కాకా కేంద్ర మంత్రిగా, వివేక్ ఎంపీగా ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు. కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవలందించేందుకు వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## గోదావరిఖని లేబర్ కార్యాలయం పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

కమాన్ పూర్,గోదావరిఖని లేబర్ కార్యాలయం పు లేబర్ ఆఫీసర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామ అధ్యక్షుడు ఎస్ కె షరీఫ్ జనరల్ సెక్రెటరీ కుసుమ సురేష్ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్యాలయం పై కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.ఇప్పుడున్న లేబర్ అధికారి సకాలంలో మా కార్మికులకు లేబర్ కార్డు క్లెయిమ్స్ రూపాయి ఆశించకుండా సకాలంలో అందిస్తున్నారని అన్నారు.ఇంతకు ముందున్న అధికారి ఆఫీస్ కి వెళ్లిన పనులు జరిగేవి కావని, ఇప్పుడున్న అధికారి ఒక ఫోన్ కాల్ తోనే స్పందిస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, జిల్లా కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ ,వెంగళ రాములు, కోయాడ సంపత్ ,గాదె సారయ్య, రోడ్డు రాములు, రాయమల్లు సంతోష్ విష్ణువర్ధన్ రోశయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కర్నూలులో టీడీపీ పట్టు సాధించేనా

కర్నూలు, మార్చి 15 రాయలసీమ ముఖద్వారం కర్నూలు. లోక్ సభ నియోజకవర్గానికి చాలా ప్రత్యేకత ఉంది. గతంలో ఇక్కడ నుంచి గెలిచిన ఎంపీలలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆయన తనయుడు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి కేంద్ర పదవులు చేపట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా అలాగే అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడిగా దామోదరం సంజీవయ్య కూడా ఇక్కడి వారే. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పునర్విభజన జరగక ముందు 6 అసెంబ్లీలో స్థానాల్లో ఉండేది. పునర్విభజన తర్వాత కొత్తగా మంత్రాలయం నియోజకవర్గం రావడంతో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వాటిలో ఒకటి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ మిగిలిన ఆరు నియోజకవర్గాలు జనరల్ స్థానాలు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కర్నూలు అసెంబ్లీతోపాటు కోడుమూరు, పత్తికొండ, ఎమ్మిగనూర్, ఆలూరు, ఆదోని, మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. 1952లో మద్రాసు రాష్ట్రం ఉన్నప్పుడు ఏర్పడిన ఈ నియోజకవర్గానికి తొలి పార్లమెంటు సభ్యుడు సీతారామిరెడ్డి. భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 1952 నుంచి మొత్తం 18 లోక్‌సభ ఎన్నికలు జరుగ్గా 12 సార్లు కాంగ్రెస్, 2 సార్లు టిడిపి, 2 సార్లు వైస్సార్సీపీ, ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఇలా గెలిచిన వారిలో సమీప ప్రత్యర్థైన సోమప్పపై కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కోట్ల విజయ భాస్కర్ రెడ్డి 1,99,356 ఓట్ల మెజార్టీతో గెలుపొంది అభ్యర్థిగా ఎన్నికై మొదటిసారే కేంద్రమంత్రి పదవి చేపట్టారు. 10వ సారి 1991 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ఎస్వీ సుబ్బారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన కోట్ల విజయభాస్కర్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రిగా అవకాశం రావడంతో లోక్ సభకు రాజీనామా చేశారు. 15వసారి 2004లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కే కృష్ణమూర్తిపై కాంగ్రెస్ పార్టీ తరపున కోట్ల జయసూప్రకాశ్ రెడ్డి గెలుపొంది 15వ లోక్ సభ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. అనంతరం 2009లో మరోసారి గెలిచిన సూర్య ప్రకాష్ రెడ్డి రైల్వే సహాయ శాఖ మంత్రి పదవి చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత జరిగిన రెండు దఫా ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఓటర్లలో చైతన్యం ఎక్కువ, పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లోను పోలింగ్ శాతం పెరుగుతూనే ఉంది. 2009లో 62.48 శాతం పోలింగ్ నమోదు కాగా, 2014లో 71.21 శాతానికి చేరి 2019లో 79.65% పోలింగ్ జరిగింది. దీనిని బట్టి ప్రతిసారి జరిగిన ఎన్నికల్లో కూడా కొత్త ఓటర్లు నమోదు అవడం.. ఆ కొత్త ఓటర్లు అంతే చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనడం జరుగుతోంది. త్వరలో జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా ముందు కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను వైసీపీ ప్రకటించింది. ఆయన పోటీ నుంచి తప్పుకని టీడీపీలో చేరడంతో కర్నూలు జిల్లా అధ్యక్షుడు, కర్నూలు కార్పొరేషన్ మేయర్ బీవై రామయ్య వైసీపీ నుంచి పార్లమెంటు అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి మాత్రం తన అభ్యర్థి ప్రకటన విషయంలో అచి తూచి అడుగులు వేస్తోంది. ముందుగా అందరూ మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డిని తెలుగుదేశం ఎంపీగా బరిలోకి దింపుతుందని అందరూ భావించినా, ఎవరు ఊహించని విధంగా ఆయనను డోన్ నుంచి పోటీకి దింపుతున్నారు. టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థిగా ఎవరు పార్లమెంటు అభ్యర్థిగా నిలబడతారు అనేది ఇంకా తెలియాల్సి ఉంది. అక్కడ టికెట్ ఆశిస్తున్న వైసీపీ ఎంపీ సంజీవ్ కుమార్ టీడీపీలో చేరారు. ఆయనకు సీటు ఖాయమనే టాక్ నడుస్తోంది.

## తెదేపా, జనసేన అధిష్టానంపై నేతలె, కార్యకర్తల మండిపాటు

తిరుపతి, తిరుపతిలో ఇప్పటివరకు తెదేపా పార్టీ నాయకులు తమ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, కేసులు పెట్టుకున్నామని పార్టీ టికెట్ తమతోనే ఏ ఒక్కరికీ ఇచ్చిన కలిసి కట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. జనసేనా పార్టీ పొత్తు పెట్టుకున్నప్పటికి ఇరు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకెళ్తు పార్టీల కోసం పనిచేస్తున్నారు. తెదేపా అధిష్టానం తిరుపతి అభ్యర్థిగా బిసి కులానికి చెందిన వ్యక్తిని నిలబెట్టాలని అనుకోవడంతొ బలిజ కులంకు చెందిన జే.బి.శ్రీనివాస్ పేరు ముందుకొచ్చింది. అయనను తేదేపా అధినేత చంద్రబాబు పిలిపించి సంప్రదింపులు కూడా చేశారు. పార్టీని ముందుకు తీసుకెళ్ళే నాయకుడని, అన్ని కుల వర్గాల వారిని కలుపుకుపోతారని చంద్రబాబు దృష్టికి సీనియర్ నేతలు తీసుకెళ్లారు.

# రెండో జాబితాలో సీనియర్లకు షాక్

విజయవాడ, మార్చి 15 టీడీపీ రెండో జాబితాలో సీనియర్లకు షాక్ తగిలింది. 34 మందితో విడుదలైన రెండో జాబితాలో పలువురు సీనియర్లకు సీటు దక్కలేదు. సీనియర్ నేతలు గంటా శ్రీనివాసరావు, కళావెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమా, కేఎస్ జవహర్ తో పాటు పలువురు సీనియర్ల పేర్లు రెండో జాబితాలో లేవు. వీరి పోటీపైన గత కొన్ని రోజులుగా తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. మొదటి జాబితాలో 94 మంది అభ్యర్థులు, సెకండ్ లిస్టులో 34మంది టికెట్లు కేటాయించింది టీడీపీ. గంటా శ్రీనివాసరావును చీపురుపల్లిలో పోటీ చేయాలని చంద్రబాబు కోరుతున్నారు. అయితే అక్కడ పోటీ చేయడంపై గంటా వెనుకడుగు వేస్తున్నారు. తనకు భీమిలి నియోజకవర్గం కావాలంటున్నారు. ఈ సీటుపై ఎటూ తేలకపోవడంతో పెండింగ్ లో పెట్టారు. మాడుగులలో గవిరెడ్డి రామానాయుడుకు, పివిజి కుమార్ కు నిరాశే ఎదురైంది. అక్కడ పైలా ప్రసాద్ కు చాన్సిచ్చారు. వైసీపీకి రాజీనామా చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంకు సత్యవేడు టికెట్ ఇచ్చింది టీడీపీ. విజయవాడ వెస్ట్ లో జలీల్ ఖాన్ కు టికెట్ దక్కలేదు. రాజమండ్రి రూరల్ నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి టికెట్ దక్కించుకున్నారు. రెండో జాబితాల్లోనూ తమకు కచ్చితంగా టికెట్ దక్కుతుందని సీనియర్లు భావించారు. అయితే, వారికి సెకండ్ లిస్టులోనూ నిరాశే ఎదురైంది. మూడో జాబితాలో అయినా తమకు టికెట్ వచ్చే అవకాశం ఉందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా 14 సీట్లను పెండింగ్ లో పెట్టింది. రెండో జాబితాలో ఏడుగురు మహిళలకు చోటు కల్పించింది టీడీపీ. 35ఏళ్ల లోపు వారిలో ఇద్దరు, 75ఏళ్లు పైబడిన వారిలో ఇద్దరు లిస్టులో ఉన్నారు. టీడీపీ సెకండ్ లిస్ట్ లో పీహెచ్ డీ చేసిన వారు ఒకరు, పీజీ చదువుకున్న వారు 11మంది, 10లోపు చదువుకున్న వారు ఐదుగురు ఉన్నారు. ఇక పొత్తులో భాగంగా గాజువాక టికెట్ టీడీపీకే దక్కింది. గాజువాక సీటును టీడీపీ నేత పల్లా శ్రీనివాస్ కు కేటాయించారు. మరోవైపు రెండో జాబితాలోనూ ఉమ్మడి విశాఖ జిల్లా సీనియర్ నేతల పేర్లు కనిపించలేదు. గెలుపే ప్రామాణికంగా, సర్వేలు, ప్రజాభిప్రాయసేకరణ, పార్టీ పరంగా అంతర్గతంగా జరిగిన అనేక సర్వేల ఆధారంగానే రెండు జాబితాల్లోనూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కొనసాగించింది టీడీపీ. రెండు జాబితాల్లోనూ టికెట్ దక్కక తీవ్ర నిరాశలో ఉన్న వ్యక్తుల్లో గంటా శ్రీనివాసరావు, కళా వెంకట్రావు, దేవినేని ఉమా, బుద్ధా వెంకన్న, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేఎస్ జవహర్ ప్రధానంగా ఉన్నారు. ఏపీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావుకు కూడా టిక్కెట్ ఖారరు చేయలేదు.

ఎంపీలుగా అవకాశమా..

శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి కళా వెంకట్రావుకు రెండో జాబితాలో సైతం చోటు దక్కలేదు. ఆయన ఎచ్చెర్ల టిక్కెట్టును ఆశిస్తున్నారు. విజయనగరం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి సైతం నిరాశే ఎదురయింది. ఆమె ఎస్.కోట టికెట్ ఆశిస్తున్నారు. విశాఖ జిల్లాలో ఇద్దరు మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి లకు టిక్కెట్లు ప్రకటించలేదు. గంటా శ్రీనివాసరావు భీమిలి అసెంబ్లీ టికెట్ ఆశిస్తుండగా.. బండారు సత్యనారాయణమూర్తి పెందుర్తి అసెంబ్లీ టిక్కెట్ ఆశిస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమాకు సైతం ఈసారి కూడా చుక్కెదురు అయ్యింది. ఆయన మైలవరం లేదా పెనమలూరు టికెట్ ఆశిస్తున్నారు. సర్వేపల్లి సీటును మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేరు సైతం ప్రకటించలేదు. అటు నెల్లూరు సిటీ టికెట్ మాజీమంత్రి నారాయణ ఆశిస్తున్నారు. ఆయన పేరును సైతం ప్రకటించలేదు. అయితే చాలామంది సీనియర్ల పేర్లు ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు కళా వెంకట్రావు కుటుంబాన్ని పక్కన పెట్టడం హాట్ టాపిక్ గా మారింది. చీపురుపల్లి నుంచి కిమిడి నాగార్జున టికెట్ ఆశిస్తున్నారు. అయితే ఈసారి చీపురుపల్లి నుంచి గంటా శ్రీనివాసరావు పోటీలో పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు. అదే సమయంలో విజయనగరం ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని కళా వెంకట్రావుకు సూచించినట్లు వార్తలు వచ్చాయి. అయితే అనూహ్యంగా ఆ సీటును బిజెపికి కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. విజయనగరం ఎంపీ సీటు విషయంలో స్పష్టత రాకపోవడం వల్లే.. ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కళా వెంకట్రావు పేరు ప్రకటించలేదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు గంటా శ్రీనివాసరావు పేరును ఇంతవరకు ప్రకటించలేదు. ఆయన భీమిలి అసెంబ్లీ స్థానాన్ని కోరుతుండగా.. చంద్రబాబు మాత్రం చీపురుపల్లిలో పోటీ చేయాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి. అయితే అందుకు గంటా సమ్మతించలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు మరోసారి గంటా చంద్రబాబును కలిశారు. ఇప్పుడు సైతం చంద్రబాబు గంటాను చీపురుపల్లి నుంచి పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. మరో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి విషయంలో సైతం చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పెందుర్తి సీటును జనసేన పొత్తులో భాగంగా కోరుతోంది. అక్కడ మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. అందుకే అక్కడ అభ్యర్థి విషయంలో స్పష్టత రాలేదని తెలుస్తోంది. మొత్తానికైతే రెండో జాబితాలో సైతం చోటు దక్కని సీనియర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇంకా టిడిపిలో కేవలం 16 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండడంతో.. ఆశావహుల్లో ఒక రకమైన టెన్షన్ కనిపిస్తోంది.

# ఎన్నికల పోలింగ్ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

---జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 15-భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను అనుసరించి ఎన్నికల సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై సెక్టోరల్ అధికారులు బూత్ బూత్ స్థాయి అధికారులు సూపర్వైజర్లు, పోలీస్ సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లలో ఎక్కడైనా లోపాలు ఉంటే సరిచేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటులో ఎలాంటి లోపాలు ఉండరాదన్నారు. బూత్ స్థాయి పరిధిలోని ఓటర్లకు ఓటింగ్ విధానంపై ప్రభావితులను చేసేందుకు బూత్ స్థాయి అవగాహన గ్రూపులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎఫ్ఎస్టి, ఎంసిసి, కంట్రోల్ రూమ్ సిబ్బంది మరియు బిఎల్ఓలు చేపట్టాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఓటర్లను గుర్తించడంతోపాటు ఓటర్ స్లిప్‌లను ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై సెక్టోరల్ అధికారులను సమన్వయం చేసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకోవాలని జెసి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల ఆర్వో పరిధిలోని మండలాల అధికారులు, ఎఫ్ఎస్టి, ఎంసిసి, బిఎల్ఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాష్... ఫ్లాష్... ఫ్లాష్...

ఇకపై మధ్య వర్తుల జోక్యం లేకుండా ... మీ టైటిల్ మీరే సింగిల్ విండో సిస్టమ్ ద్వారా మీ ఇంట్లో నుంచే టైటిల్ అప్లయ్ చేసుకుంటే ఆ టైటిల్ కు డిక్లరేషన్ కూడా మన వేయనక్కరలేదు, రిజిస్ట్రేషన్ కూడా అదే అప్లికేషన్ తో అయిపోతుంది... దీనికి కేవలం 1000/- రూపాయిలు మాత్రమే ఖీఔఎ వారికి ఆన్లైన్ లోనే చెల్లిస్తే సరిపోతుంది.... మధ్య వర్తులకు ఇందులో తావులేదు... అలా ఎవరైనా మీకు చేయిస్తాం అని చెబితే వారి పేరు, ఫోన్ నెంబర్ ప్రెస్ సేవా జూతీవబబ బవలజీ పోర్టల్ లో పిర్యాదులు complients అనే లింక్ పై క్లిక్ చేసి మీరు అలాంటి వ్యక్తుల పేర్లు, డిటైల్స్, ఎంటర్ చేయండి మీకొక టోకెన్ నెంబర్ జెనరేట్ అవుతుంది. మీ పేరు డిటైల్స్ గోప్యంగా ఉంచబడతాయి.. అలాగే మీకు అప్రిసియేషన్ సర్టిఫికేట్ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుంది. ఈ క్రింద లింక్ పై క్లిక్ చేసి మీ వివరాలు నమోదు చేసుకోండి : https://presssewa.prgi.gov.in




# తీరిన చింతమనేని చింత

ఏలూరు, మార్చి 15 దెందులూరు తెలుగుదేశం శ్రేణులకు చంద్రబాబు శుభవార్త చెప్పేశారు. తెలుగుదేశం ఫైర్‌బ్రాండ్ చింతమనేని ప్రభాకర్‌కు సీటు కన్ఫార్మ్ చేశారు. స్వయంగా అధినేత చంద్రబాబే ఆయనకు ఫోన్ చేసి టిక్కెట్ నీకేనంటూ చెప్పడంతో ఆయన ఆనందానికి అవదుల్లేవ్..నేడు ప్రకటించనున్న రెండో జాబితాలో చింతమనేని ప్రభాకర్( పేరు ఉండే అవకాశం ఉంది..తెలుగుదేశ ఫైర్‌బ్రాండ్ చింతమనేని ప్రభాకర్‌కు ఎట్టకేలకు సీటు కన్ఫార్మ్ అయ్యింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబే స్వయంగా ఆయనకు ఫోన్ చేసి సీటు కన్ఫార్మ్ చేశారు. బుధవారం రాత్రి 7.50 గంటలకు చంద్రబాబు కార్యాలయం నుంచి చింతమనేనికి ఫోన్ వచ్చింది. స్వయంగా చంద్రబాబే(మాట్లాడుతూ..ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ మనం గెలవాలి..సీటు నీకే ఇస్తున్నాం గెలిపించుకుని తీసుకురా అంటూ చెప్పడంతో చింతమనేని ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇన్నిరోజుల ఊగిసలాటకు తెరదించుతూ సీటు కేటాయించడంపై ఆయన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. సర్వేల్లో నువ్వు మంచి మెజార్టీతో గెలవబోతున్నావని...మంచి పదవిలో కూడా ఉంటావని చెప్పడంతో చింతమనేని ఆనందానికి అవదుల్లేవ్. సీటు ఇవ్వడంతోపాటు చంద్రబాబు కొన్ని జాగ్రత్తలు సైతం చెప్పారని తెలిసింది. దూకుడు కొంత తగ్గించుకోవాలని...అతి విశ్వాసం అసలు వద్దని జాగ్రత్తగా పోలింగ్ నిర్వహించాలని చెప్పినట్లు తెలిసింది. తొలి జాబితాలోనే దాదాపు వంద సీట్లు ప్రకటించిన చంద్రబాబు... కచ్చితంగా ఇస్తారనుకున్న దెందులూరు టిక్కెట్ పెండింగ్‌లో పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో చింతమనేని ప్రభాకర్ దూకుడు వ్యవహారం కొంత వివాదస్పదమైంది. ఎమ్మార్వోతో గొడవ, విలేకరిపై దాడి, కోడిపందెలు, మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడంపై బహిరంగ వ్యాఖ్యలు ఇవన్నీ పార్టీని కొంత ఇబ్బందిపెట్టడంతో ఈసారి ఆయనకు టిక్కెట్ ఇవ్వడం అనుమానమేనని తెలుగుదేశం నేతలే చర్చించుకున్నారు. దీన్ని బలపరుస్తూ ఆయనకు మొదటి విడత కోటాలో టిక్కెట్ కన్ఫార్మ్ చేయలేదు. దీంతో దెందులూరు తెలుగుదేశం శ్రేణులతోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనూ తెలుగుదేశం నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చింతమనేని దూకుడు కొంత ఇబ్బందికర పరిస్థితి అయినప్పటికీ....వైసీపీ నేతలను తట్టుకోవాలంటే ఆమాత్రం ఫైర్ ఉండాల్సిందేనంటూ చంద్రబాబుకు సూచించారు. చింతమనేని ప్రభాకర్‌కు కేవలం ఆయన నియోజకవర్గంలోనే గాక... రాష్ట్రవ్యాప్తంగానూ అభిమానులు ఉన్నారు. సభలోనూ, బయట జగన్‌పై ఒంటికాలుపై దూసుకెళ్లడం, వైసీపీ నేతలకు వారి భాషలోనే సమాధానం చెప్పడంలో చింతమనేని దిట్ట. ఈ దూకుడే ఆయనకు ప్రజాభిమానం తెచ్చిపెట్టినా....పార్టీకి కొంత ఇబ్బందికర పరిస్థితులనూ తెచ్చిపెట్టాయి. దీంతో ఈసారి ఆయనకు కాకుండా ఆయన కుటుంబ సభ్యులకు టిక్కెట్ ఇవ్వాలని మొదటి భావించారు. అందులో భాగంగానే చింతమనేని ప్రభాకర్ కుమార్తె పేరిట ఐవీఆర్ఎస్( సర్వే సైతం నిర్వహించారు. అయితే ఎక్కువ మంది చింతమనేని ప్రభాకర్ ఉంటేనే బాగుంటుందని చెప్పడంతో....అధిష్ఠానం ఆయన వైపే మొగ్గు చూపింది. రెండో జాబితాలో చంద్రబాబు 34 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించారు.






EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**